


వున్నట్లు సర్దుకు కూర్చుంటూనూవుంది. కాని తనమనసు చెదిరిపోయింది. అసలు గుండే ముక్కలై పోయినట్లు అనిపించింది – వాసూ వాళ్ళతో త్రాగి, వాళ్ళతో డ్యాన్స్ చేస్తూంటే.

దడదడా కొట్టుకొనే గుండెలతో తాను ఆ వికారాలన్నీ కొంత కొంత, చూస్తూ కొంత భయంతోక ళ్ళువాలుస్తు గడిపింది. సినిమాల్లో అయితే యిలాంటివి చెలిగ్గా చూసెయ్యవచ్చు. కాని నిజజీవితంలో ఏదో భయం తనని ఆకులా అల్లాడించేసింది.

ఎప్పుడో కలలో నడిచినట్లు నడిచి, తామిద్దరూ కార్లో యింటికొచ్చి పడ్డారు. వంట మనిషి ఏదో అనబోతే, ఏవో నుక్కున్నాడు వాసు. చేయిపుచ్చుకుని పైకి లాక్కుపోయాడు.

తను సోఫాలో తెల బోయి చూస్తూ కూర్చుండి పోయింది. వంట మనిషి వేడి వేడి పాలు రెండు కప్పుల్లో తెచ్చి టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు. రెండు కప్పుల పాలూ తనే త్రాగేసింది. కొస్త తెలివి తెచ్చుకుని వాసు జోళ్ళువిప్పి, తను బట్టలు మార్చుకుని లైటార్పి తన మంచం మీద ముసుగుతన్ని పడుకుంది. ఎంత అలసటగా వున్నా, ఓ పట్టాన్ని నిద్ర పట్టలేదు.

తెల్లవారింది. రాత్రి జరిగింది నిజమా అనితాను ఆశ్చర్యపోతుంటే, "ఏంటోయి! కొంపలు మునిగినట్లు బాధపడకు" ఏదో ఓసారి అలా నలుగురితో కలియక తప్పదు-సిల్లీ-" చిన్నగా తన బుగ్గల మీద చిటిక వేసి, నవ్వేదాకా ఒప్పుకో లేదు.

ఆ తరువాత ఎప్పుడూ తనని అక్క డికి రమ్మని బలవంతం చెయ్యలేదు.

క్రమంగా తామిద్దరూ తిరగడం తగ్గిపోయింది. ఆయనకి క్లబ్ అలవాటు ఎక్కువయింది. "ఎవరికివారే యమునా తీరే."

"ఏమిటండీ ఇదంతా" అంది అందరి ఆడాళ్ళలాగే. "నేను నిన్ను అక్కడికి రమ్మని బలవంతం చెయ్యడంలేదుగా" అనేవారు తనేదో వుద్ధరిస్తున్నట్టు! "ఏమీ తోచడం లేదండీ!" అంటే, "నీ ఇష్టం నీ కెక్కడికి వెళ్ళాలని వుంటే అక్కడికి వెళ్ళు. నిన్ను ఏమైనా అంటే అడుగు" అనేవారు. ఇలా లాభం లేదనీ ముఖాముఖీనే ఘర్షణపడితే అదీ ప్రయోజనంలేకపోయింది. మరింక తాను ఏం చెయ్యాలి. ఎందులో అయినా దిగి ఆత్మహత్య. చేసుకోవాలా? ఛా అలాంటి పిరికిపని ఎప్పుడూ చేయకూడదు. యుగ యుగాలనుంచి, ఆడదాని అలవాటు ఏడుస్తూ కర్రిగనీరై పోవాలా? హారతి కర్పూరంలా హరించుకుపోవాలా? ఛీ! ఛీ! అలాంటి వేమీ కాకూడదు.

ఆలోచనలలో విమల బైట వానకురిసి వెలిసినట్లె గాని, తన చెంపలు కన్నీటితో తడిసినట్లు గాని, కన్నీళ్ళు కార్చికార్చి కళ్ళు తడారిపోయినట్టుగాని, గుర్తించ లేదు. ఆలోచనలనుంచి తేరుకొని ఘూట్టాలు చూసేసరికి అంతా చీకటిగా అయోమయంగా వుంది. నౌకర్లూ వంట మనిషీ లోపల వరండాలో కబుర్లలో వున్నట్టున్నారు. ముందుహాల్లో వున్నా తను, లైట్ వేసుకునే స్థితిలో లేదని వాళ్ళ కేంతెలుసు? నెమ్మదిగా లేచి లైటు వేసింది. మళ్ళా వచ్చి కుర్చీలో వాలింది.

గుమ్మంముందున్న మాలతీ పందిరి నుంచి మధుర వాసనలు వస్తున్నాయి గాలికి. సన్నగా కదులుతున్న సన్నజాజి తీగలనుంచి చిన్నగా చినుకులు జారు తున్నాయి.

నౌకర్లు ఒకొక్కక్కరేసెలవుతీసుకొని నెమ్మదిగా జారుకున్నారు. వంటవాడు "భోజనానికి వస్తారా అమ్మా" అన్న మాటకి ఉలిక్కి పడింది విమల.

"నువ్వు తినేయి! నాకు ఆకలిగాలేదు. అయ్యగారు వచ్చాక ఇద్దరం వడ్డించుకు తింటాంలే" అంది.

విమల సుహృద్భావానికి చేతులు జోడించి లోపలికి వెళ్ళిపోయాడు వంట మనిషి.

వెనకగా అతన్నిచూస్తూ అనుకుంది విమల "పిడుగాని అయ్యగారి సంగతి అందరికీ అందించడు కదా! వద్దు అని తను నోరువిప్పి చెబితే ఎంత అస హ్యంగా వుంటుంది? పోనీ, చెప్పుకోనీ" నిట్టూర్చింది విమల.

గేటు తెరవబడటం, కారు చప్పుడు, మెట్లమీద బూట్లచప్పుడు, ఇన్ని వినిపించినా, కుర్చీలోంచి లేవలేకపోయింది. భర్త ఏ స్థితిలో వస్తున్నారో చూడాలనివున్నా, కాళ్ళు నీరసంగా వ్రేలాడిపోయాయి, నిల్చ బెట్టలేకపోయింది.

భర్త రానేవచ్చాడు హుషారుగాభుజం మీద చరిచి చేయి పట్టుకొని అమాంతంగా విమల్ని లేవదీసాడు. "ఏంటోయి ఎంత వెచ్చగా వుందీ రాత్రి చల్లగా చుక్కేసు కోవాలి. ఒంటరిగా ఈ వెన్నెల్లో ఎం బాగుంది నీకు? చలి చలి చల్లి, వెచ్చని—

గిది- ఈలవేసుకుంటూ పాడుకుంటూ భుజంమీద చేయివేసి, మేడ మీద కు ఈడ్చుకుపోయాడు విమల్ని.

"అవును రోజులా మరీ మత్తుగాలేడు హుషారుగా వున్నాడు. తను ఈ రోజు నిస్సత్తవగా వుంది. భర్త ఆసరామీద పైకి రాగలిగింది. కాని రోజూ భర్త తన ఆసరామీద పైకి రావాలి : తనదీ చాలక పోతే కాపలా వాడో, వంటవాడో సాయం రావాలి.

పైకివచ్చాక గదిలో సోఫాలో తనని జార్చి. బట్టలు మార్చి బాత్ రూంలో స్నానంచేసి వచ్చాడు. తెల్లని మల్లెపువ్వు ల్లాంటి బట్టలు ధరించి అద్దంలో చూచుకుంటూ, తల దువ్వుకుంటూంటే ఒక్కసారి ఆ ముఖాన్ని చేతుల్లోకి తీసుకొని ముద్దాడాలని పించింది. కాని ఆ అందాలు ఇప్పుడు చెయ్యి దాటిపోయాయి. అందుకే చేతులు ముడిచిపెట్టుకుని చిత్రంగా చూస్తు వుండి పోయింది

"విమలా ! నాకు ఆకలిగాలేదు, కడుపు నిండా పట్టించేశాను. నువ్వు భోజనం చేసిరా"

విమల కదలలేదు మెదలలేదు. ఏ జవాబు యియలేదు. వాసు చేతులు కట్టుకొని పచారు చేస్తూ "యిండియన్స్ అన్నా, యిండియా ప్రతి వ్రతలన్నా, బొర్ కొట్టేస్తుంది నాకు. భర్తల్ని ఊపిరాడకుండా బంధించాలను కుంటారు. ఇంకా యిపుడు నయం. పూర్వం చచ్చాక కూడా వెంట బడేవారట ! ఛల్ !. ,

ఆ ధోరణి అలాగే సాగిపోతునాఉ ఆ పై మాటలు విమలకి వినిపించలేదు. ఆ మాటలు ఆమె గుండెల్ని చీల్చి చెండా డాయి. ఆమె మనస్సు వేడెక్కి కరిగి, ఆలోచనా ప్రవాహ మైంది.

తెప్పరిల్లి తెలివితెచ్చుకొని చూసే సరికి, భర్త ఎదురుగా వున్న మంచం మీద పడుకుని నిద్రబోతున్నాడు. పల్చని దుస్తుల్లో శరీరం చలికి కొద్దిగా కంపిస్తోంది, లేచి నెమ్మదిగా కాశ్మీరు శాలువా కప్పింది. ఇండియా పతివ్రతలు! మనసు చిన్నగా మూలిగి నిట్టూర్చింది. పెదవులు చిన్నగా నవ్వుకున్నాయి. అతని ప్రక్క ఒరిగితే నిద్రాభంగ మవుతుందని వేరే మంచంమీద మేను వాల్చింది.

* * *

ఉదయం ఏడు దాటింది. వంటవాడు ఎందుచేతనో లేవలేదు. తొందరగా వంటింట్లోకి ప్రవేశించి వేడి వేడి పెసరట్లు తయారు చేయడంలో లీన మయింది విమల. మరికాసేపటికి వాసు, విమలని వెతుక్కుంటూ వంటింట్లోకి ప్రవేశించాడు. "ఏమిటి, దేవిగారు ప్రొద్దుటే

ప్రభాతం పసితనానికి సంకేతం. మధ్యాహ్నం యవ్వనానికి చిహ్నం. సంధ్యారాక ముదిమికి ప్రతీక. నిశి తరుణం మనిషి మరణం. పవలు రేలు మనుజుని జీవన దశ.

బి. గౌరీశంకర్